# 376.

"..........సాగిలపడి ఆయనను పూజించిరి" మత్తయి 2:11

పల్లవి:ఆశించుము ప్రభు - యేసు పాదములను
వాసిగ పాపుల - కాశ్రయములవి

1. యేసుని కీర్తిని కొనియాడెదము - యేసుని ప్రేమ చాటించెదము
యేసుని నామంబే - మన జయము॥ఆశించు॥

2. యేసే ప్రేమ - యేసే రక్షణ - యేసే జ్యోతి - యేసే జీవం
యేసు ప్రభువునకే - స్తుతియు మహిమ॥ఆశించు॥

3. సుజనుండేసుని - భజనలు చేసి నిరతంబాయన
స్మరణము జేసి - ధన్యుండేసే యని పాడుమా ॥ఆశించు॥

4. సార్వత్రికము - తన సృష్టియే - తన వారికి - కృపానిధియే
తన ప్రేమను - మరువగ బోకు ॥ఆశించు॥

5. యేసు పాదముల - చేరి స్తుతించు - ఆత్మ ప్రాణ శరీ-రము నర్పించు
యేసుని నీదు - ప్రభువుగా నెంచి॥ఆశించు॥